క్లుప్తంగా

మెరుగైన వసతులు కల్పించాలి

డీఆర్‌డీఓ పీడీ జయదేవ్ ఆర్య



హాస్టల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న పీడీ

చిన్నకోడూరు(సిద్దిపేట): హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందించాలని డీఆర్‌డీఓ పీడీ జయదేవ్ ఆర్య ఆదేశించారు. చిన్నకోడూరు ఎస్సీ హాస్టల్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు, ఆహార పదార్థాలు, కూరగాయలు, పరిసరాలు పరిశీలించారు. హాస్టల్‌లో పేద విద్యార్థులే చదువుకుంటారని వారికి మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ జనార్దన్, ఎంపీఓ సోమిరెడ్డి, వార్డెన్ రవి తదితరులు ఉన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంఈఓ మనీల

హుస్నాబాద్: రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమని ఎంఈఓ బండారి మనీల అన్నారు. మోడల్ స్కూల్‌లో నవభారత్ సాక్షరతా కార్యక్రమంపై గురువారం హెచ్ఎంలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉల్లాస్‌పై మండలంలోని అన్ని గ్రామాల సమైక్య సంఘాల వీఓఏ, గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న నిరక్ష్యరాస్యులను గుర్తించామని, వారిని అక్ష్యరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వాలంటరీ టీచర్లను నియమించినట్లు తెలిపారు. నిరక్ష్యరాస్యులను అక్ష్యరాస్యులుగా చేసే బాధ్యత అందరు తీసుకోవాలని పిలుపునిచ్చారు. వాలంటరీ టీచర్ల శిక్షణ పూర్తయిన తర్వాత సెప్టెంబర్ 8న ఉల్లాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్స్ దేవసాని సంపత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, హెచ్ఎంలు పాల్గొన్నారు.

వార్డెన్‌ను సస్పెండ్ చేయండి



వినతిపత్రం అందజేస్తున్న రవి

సిద్దిపేటరూరల్: గజ్వేల్ ఎస్టీ హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ యుఎస్ఎఫ్ఐ నాయకులు కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ వార్డెన్ సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, హాస్టల్లో సమస్యలను బయటవారికి ఎవరికైనా చెప్తే విద్యార్థులను కొడుతున్నారని ఆరోపించారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్నా పట్టించుకోవడం లేదని, లేనివారికి హాజరు వేసి హాస్టల్ నిధులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు హాస్టల్‌ను సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పాలిటెక్నిక్‌లో ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభం



ఎన్‌సీసీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న కృష్ణారావు

గజ్వేల్: విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఎన్‌సీసీ ఎంతో దోహదపడుతుందని ప్రభుత్వ ఆదర్శ గురుకుల పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు అన్నారు. ఈ పాలిటెక్నిక్‌కు మంజూరైన ఎన్‌సీసీ యూనిట్‌ను ఆ సంస్థ కో ఆర్డినేటర్లు రమేశ్ సరియల్‌లతో కలిసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు వేణు, సారంగపాణి, సుందర్‌లాల్, ఏఓ నరేందర్, సూపరింటెండెంట్ స్వామి, పీడీ రవీందర్ పాల్గొన్నారు.

అవగాహన కోసమే ఓపెన్ హౌస్: ఎస్ఐ రాజు



విద్యార్థులకు వివరిస్తున్న ఎస్ రాజు

కొమురవెల్లి(సిద్దిపేట): ఓపెన్ హౌస్‌తో విద్యార్థులకు విజ్ఞానం అందుతుందని ఎస్ఐ రాజు అన్నారు. గురువన్నపేట పాఠశాల విద్యార్థులు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసుల విధులు, ఎదురయ్యే సవాళ్లు, సాంకేతిక పరిజ్ఞానం, ఎఫ్ఐఆర్ నమోదు, సీసీ కెమెరాల పనితీరు గురించి వివరించారు. ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

అధిక వర్షాలు.. సస్యరక్షణ

- ఉద్యాన తోటల్లో జాగ్రత్తలు తప్పనిసరి
- శాస్త్రవేత్త సురేశ్‌కుమార్



సురేశ్‌కుమార్ శాస్త్రవేత్త



బొప్పాయి సాగుపై రైతులకు సూచనలిస్తున్న సురేష్‌కుమార్

ములుగు(గజ్వేల్): రాష్ట్రంలో కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉద్యాన పంటల రైతులు నష్టపోకుండా ఉండాలంటే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. వర్షాలతో పొలాల్లో నిలిచిపోయిన నీటిని తొలగించాలి. మొక్కలు సమృద్ధిగా పెరగడానికి, అలాగే వ్యాధికారక శిలీంద్రాలు, చీడపీడలను తగ్గించడానికి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకుడు డాక్టర్ టి.సురేశ్‌కుమార్ రైతులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు.

కూరగాయల్లో సస్యరక్షణ

పడిపోయిన కూరగాయ మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు వద్ద మట్టిని ఎగదో

పండ్ల తోటల్లో..

చనిపోయిన పండ్ల మొక్కలను తొలగించి తిరిగి నాటుకోవాలి. వాలిపోయిన మొక్కలను సరిచేసి మట్టిని ఎగదోసి కర్రతో ఊతమివ్వాలి. తర్వాత 19:19:19 నీటిలో కరిగే పాలిఫిడ్ ఎరువును ఐదు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అలాగే మొక్క చుట్టూ మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ ద్రావణాన్ని నేలలో ఇంకేలా పోయాలి. గాలులకు విరిగిపోయిన చెట్ల కొమ్మలను కత్తిరించి చివర్లకు కాపర్ ఆక్సిక్లోరైడ్‌ను పూయాలి లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మామిడిలో చీడపీడల ఉధృతి తగ్గించడానికి ఒక గ్రాము కార్బండైజిమ్ అనే మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. పురుగుల నివారణకు 0.3 మిల్లీ లీటర్ల ఇమిడాక్లోపిడ్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.10 గ్రాముల 13: 0.45 నీటిలో కరిగే ఎరువు మల్టీకే అలాగే బోరాన్ 1.25 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

యాలి. మొక్కలు ఆకులు, కొమ్మలతో ఏపుగా ఉంటే 0.3 శాతం 13:0.45 నీటిలో కరిగే మల్టీకే లేదా 2శాతం యూరియా ద్రావణాన్ని 2–3 సార్లు మొక్క తడిసేలా వారం రోజుల వ్యవధిలో పిచికారీ చేసుకోవాలి.

మిరపలో..

ఈ కాలంలో మిరపలో వేరు కుళ్లు తెగులు వచ్చే అవకాశం ఉంది. నివారణకు మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును లీటరు నీటిలో కలిపి నారుమడి మొత్తం పిచికారీ చేయాలి. కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బండైజిమ్ 1 గ్రాము లీటరు నీటిలో కలిపి మొక్కల మొదళ్ల వేరు బాగా తడిచేటట్లు పోయాలి. మొక్కలు ఏపుగా పెరిగి ఉంటే 2 శాతం యూరియా ద్రావణాన్ని పిచికారీ చేయాలి.

పసుపులో..

నీరు అధికంగా ఉన్న ప్రాంతాల్లో దుంప కుళ్ళు ఎక్కువగా ఆశిస్తుంది. నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ కలుపుకుని తెగులు సోకిన మొక్కల మొదలు తడిసేటట్లు పోయాలి. అలాగే ఎకరానికి 200 కిలోల వేప పిండి వేయాలి. ముంపునకు గురైన పొలాల్లో ఎకరానికి 30 కిలోల యూరియా 15 కిలోల మూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేయాలి. ఆకుమచ్చ తెగులు నివారణకు లీటరు నీటికి ఒక మిల్లీలీటరు ప్రొఫికోనజోల్ మందును 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.

పూల తోటల్లో..

మొక్కలపై రెండు శాతం యూరియా లేదా ఒక శాతం 13:0.45 నీటిలో కరిగే ఎరువును మల్టీకేను 2–3 సార్లు పిచికారీ చేయాలి. ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రొఫికోనజోల్ 1 మిల్లీ లీటరు లీటరు నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో 1–2 పర్యాయాలు పిచికారీ చేయాలి.



వర్గల్‌లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న శశిధర్‌శర్మ తదితరులు

1న పీఆర్‌టీయూ మహాధర్నా

జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌శర్మ

వర్గల్(గజ్వేల్): పెన్షన్ విద్రోహదినం సందర్భంగా సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్‌లో నిర్వహించనున్న పీఆర్‌టీయూ మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్‌శర్మ పిలుపునిచ్చారు. వర్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు డిమాండ్‌తో సెప్టెంబరు ఒకటిన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నల్ల డ్రస్సులు ధరించి ఉపాధ్యాయులు ధర్నాకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో వర్గల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోకల చంద్రశేఖర్‌రెడ్డి, పారుపల్లి నర్సింహారెడ్డి, మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్‌గౌడ్, సంఘ నాయకులు వంటేరు నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు

మర్కూక్(గజ్వేల్): పెన్షన్ భిక్షకాదని, అది ఉద్యోగులు సాధించుకున్న హక్కు అని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మహాధర్నాకు సంబంధించిన పోస్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుమార్, నరేందర్ రెడ్డి, కూచిరెడ్డి, రామకృష్ణారెడ్డి, షాబొద్దిన్, సరితా దేవి, రమణారావు, వెంకటేశ్వర్‌రెడ్డి, భూజాత, పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై రైతుల బైఠాయింపు



సిద్దిపేటరూరల్: రోడ్డుపై బైఠాయించిన రైతులు, నాయకులు

సిద్దిపేటరూరల్: యూరియా అందకపోవడంతో రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మండల పరిధిలోని రాఘవాపూర్‌లో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. రాఘవాపూర్ ఆగ్రోస్ కేంద్రానికి యూరియా వస్తుందనే సమాచారం మేరకు పలు గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో వచ్చి చేరారు. మధ్యాహ్నం అయినా యూరియా రాకపోవడంతో విసిగిపోయిన రైతులు కామారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించారు. అక్కడికి చేరుకున్న వ్యవసాయాధికారి నరేశ్ టోకెన్లిచ్చి వచ్చిన రైతులందరికీ యూరియా అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీదేవి చందర్‌రావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

తిండి మానేసి ఎదురుచూపులు

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేటలో విశాల పరపతి సంఘం ఎదుట రైతులు యూరియా కోసం గురువారం పడిగాపులు కాశారు. యూరియా లోడ్ వస్తుందని సమాచారంతో మండలంలోని ధర్మారం, కేశనాయక్‌తండా, మసిరెడ్డితండా, మల్‌చెర్వుతండాలతో పాటు పలు గ్రామాల నుంచి అన్నదాతలు తరలివచ్చి ఎరువుల దుకాణం ఎదుట ఎదురుచూశారు. సాయంత్రమైనా యూరియా రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

మిట్టపల్లిలో..

సిద్దిపేటఅర్బన్: యూరియా కొరత రైతుల పాలిట శాపంగా మారింది. అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో గురువారం రైతులు యూరియా కోసం గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడ్డారు. సాయంత్రం వరకు క్యూ లైన్‌లో వేచి ఉన్నా కేవలం ఒకబస్తా మాత్రమే యూరియా లభిస్తోందని, అది దేనికీ సరిపోవడం లేదని వాపోయారు.

సులభమైన పద్ధతిలో బోధనే ముఖ్యం

ఎంఈఓ కృష్ణ



ఎగ్జిబిట్లను తిలకిస్తున్న ఎంఈఓ కృష్ణ

గజ్వేల్‌రూరల్: విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధించడం ఎంతో ముఖ్యమని ఎంఈఓ కృష్ణ అన్నారు. ప్రజ్ఞాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన టీఎల్ఎం మేళా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 45 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు రూపొందించిన 90 ఎగ్జిబిట్లను తిలకించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ బోధనాభ్యసన పరికరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి విద్యార్థిపై దృష్టి సారిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. మండల స్థాయిలో ప్రదర్శించిన వాటిలో పదింటిని ఎంపిక చేసి జిల్లాస్థాయికి పంపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎంలు కరీమొద్దిన్, కిష్టారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, భాస్కర్, కాంప్లెక్స్ హెచ్ఎంలు సుగుణాకర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రోగ్రాం అసిస్టెంట్ ఇన్‌చార్జిలు అనురాధ, హఫీజ్, ఆర్పీలు శ్రీనివాస్, లింగం, వెంకటేశం, శ్యామల, విద్యాసాగర్, సురేశ్, కనకరాజు, ప్రవీణ్‌చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

2 నుంచి క్రీడా పోటీలు

హుస్నాబాద్: మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ బండారి మనీల అధ్యక్షతన గురువారం మండల పీడీ, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. పాఠశాలల క్రీడా సమాఖ్య మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణ తేదీలు ప్రకటించారు. సెప్టెంబర్ 2, 3, 4వ తేదీలలో హుస్నాబాద్ మినీ స్టేడియంలో 14, 17 సంవత్సరాల బాల బాలికల విభాగంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లాస్థాయికి ఎంపిక చేస్తారని చెప్పారు. పీడీలు, పీఈటీలు సత్యనారాయణరెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాస్, సంపత్ కుమార్, రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నతరహా పరిశ్రమలతో స్వయం ఉపాధి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భవాని



వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

దుబ్బాక: శాస్త్రీయ ఆలోచనలతో విద్యార్థులు చిన్నతరహా పరిశ్రమలు స్థాపించి స్వయం ఉపాధి పొందాలని ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని పిలుపునిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయనశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో గృహావసరాలకు వినియోగించే ఉత్పత్తులపై గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో వినియోగించే పినాయిల్, డిటర్జంట్, వివిధ రకాల లిక్విడ్, పౌడర్ల తయారీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణను వినియోగించుకొని చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ముఖ్యఅతిథిగా వయోజన విద్యావిభాగం, సేవా భారత్ ట్రస్ట్ హెచ్‌ఓడీ జయంతి, రసాయనశాస్త్ర విభాగాధిపతి శ్యాంసుందర్, అధ్యాపకులు వెంకట్‌రెడ్డి, డాక్టర్ స్వాతి, సునీత, వెంకటేశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలు నమ్మొద్దు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి

హుస్నాబాద్: ప్రభుత్వ ఆస్పత్రిపై కొందరు కావాలనే అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఆ ఆరోపణల్లో నిజం లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని, పోస్టుమార్టం కోసం డబ్బులు తీసుకుంటున్నారనే ఫిర్యాదు మేరకు ఆస్పత్రిలో అధికారి డాక్టర్ సూర్యశ్రీరావు గురువారం విచారణ చేపట్టారు. ఆస్పత్రి నిర్వహణపై పలువురి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదు చేసిన వారు హాజరుకాకలేదని, కాబట్టి మరోసారి విచారణ చేపడతామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయవద్దని అఖిలపక్ష నాయకులు విచారణ అధికారి డాక్టర్ సూర్యశ్రీరావుకు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం లింగమూర్తి మాట్లాడుతూ ఆస్పత్రి సూపరింటెండెంట్ రమేశ్‌రెడ్డితోపాటు డాక్టర్లు సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు. మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నేతలు రవీందర్, శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్, మల్లికార్జున్ రెడ్డి, రవి, పరశురాం, చందు, సత్యనారాయణ, వీరన్న, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కలహాలు లేకుండా ఉత్సవాలు జరుపుకోవాలి

పోలీసు అధికారులు

పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడమే మన సంస్కృతి అని పోలీసు అధికారులు అన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీలు, నిర్వాహకులకు గురువారం వారు అవగాహన కల్పించారు. కలహాలు లేకుండా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు.



వర్గల్(గజ్వేల్): గౌరారంలో మాట్లాడుతున్న రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి

వర్గల్(గజ్వేల్)/సిద్దిపేటకమాన్/మర్కూక్(గజ్వేల్)/దుబ్బాకటౌన్/తొగుట(దుబ్బాక)/మిరుదొడ్డి(దుబ్బాక)/కొండపాక(గజ్వేల్): గజ్వేల్‌రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి గౌరారం ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐ కరుణాకర్‌రెడ్డితో కలిసి ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల యజమానులు, యువజన సంఘాల సభ్యులు పోలీసుల సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. సిద్దిపేట వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులకు పీఎస్‌లో సీఐ వాసుదేవరావు సమావేశం నిర్వహించారు. మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫైర్‌సేఫ్టీ పాటించాలని చెప్పారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే డయల్ 100కు కాల్ చేయాలని కోరారు. మర్కూక్ మండలంలోని 16 పంచాయతీల పరిధిలోని వినాయక మండపాల నిర్వాహణ కమిటీ సభ్యులతో ఎస్ఐ దామోదర్ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. దుబ్బాకలో స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐ కీర్తిరాజు మాట్లాడారు. మండపాల వద్ద డీజే సౌండ్ ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కుమార్, విద్యుత్ ఏఈ కనకరాజు, అగ్నిమాపక అధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. తొగుట పోలీస్ స్టేషన్‌లో సీఐ లతీఫ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండపాల వద్ద నిర్వాహకులు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని, 11 రోజుల తర్వాత తప్పనిసరిగా విగ్రహాలను నిమజ్జనం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ రవికాంత్‌రావు సిబ్బందిపాల్గొన్నారు. అదే విధంగా మిరుదొడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సమత, కొండపాక పోలీస్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్ శాంతి పరిరక్షణ కమిటీ సమావేశాలు నిర్వహించారు. పండుగల పేరుతో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

అనుమతి తప్పనిసరి

సీపీ అనురాధ

సిద్దిపేటకమాన్: గణేశ్ మండపాల నిర్వాహకులు నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని సీపీ అనురాధ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేశ్ మండపాల నిర్వాహకులు విగ్రహాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహాలను మండపాలకు తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్‌శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

◆ అధికారుల కేటాయింపు

మద్దూరు(హుస్నాబాద్): నూతనంగా ఏర్పడిన దూల్మిట్ట తహసీల్దార్ కార్యాలయానికి పూర్తిస్థాయిలో అధికారులు, సిబ్బందిని కేటాయిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలం ఏర్పడినప్పటి నుంచి వివిధ మండలాల నుంచి డిప్యూటేషన్లపై వచ్చిన అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారు. ఇప్పుడు పూర్తిస్థాయిలో అధికారులు, సిబ్బంది నియామకం కావడంతో రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం దొరకనుంది.

◆ నీటిని పొదుపుగా వాడుకోండి

సిద్దిపేటజోన్: పట్టణ ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. గురువారం ఆయన రంగదాంపల్లి, ఇమాంబాద్ వార్డుల్లో పర్యటించారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పునరుద్ధరణ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

◆ గ్రంథాలయాలు వికాస సోపానాలు

చిన్నకోడూరు(సిద్దిపేట): గ్రంథాలయాలు సమగ్ర వికాసానికి సోపానాలని దక్కన్ ల్యాండ్ సంపాదకుడు మణికొండ వేదకుమార్ అన్నారు. మండల పరిధిలోని అనంతసాగర్ ఉన్నత పాఠశాలలో బాల చెలిమి గ్రంథాలయాన్ని గురువారం ప్రారంభించారు. విద్యార్థులు రాసిన 'అనంతసాగర్ అక్షర కెరటాలు' అనే బాలల కథల పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ డా.రఘు, హెచ్ఎం జ్యోతి, సాహితీవేత్తలు అశోక్, రాజమౌళి, మధుసూదన్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

◆ పోస్టర్ ఆవిష్కరణ

హుస్నాబాద్: ఆదివాసీలపై హత్యాకాండను వెంటనే నిలిపివేసి పోలీసుల క్యాంపులు ఎత్తివేయాలని నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. 24న హన్మకొండ అంబేడ్కర్ భవన్‌లో జరగనున్న బహిరంగ సభకు చెందిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలన్నారు. సారయ్య, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

◆ రైతులు ఆందోళన చెందొద్దు

తొగుట(దుబ్బాక): ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తుందని, ఎవరూ ఆందోళన చెందొద్దని తహసీల్దార్ శ్రీకాంత్ సూచించారు. మండలంలోని లింగాపూర్‌లో యూరియా పంపిణీని గురువారం ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఏఓ మోహన్, పీఏసీఎస్ సీఈఓ గంగారెడ్డి పాల్గొన్నారు.

◆ స్కూల్ బ్యాగులు అందజేత

మిరుదొడ్డి(దుబ్బాక): సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో చేతన్ గ్రామీణ వికాస్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని అందె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులతో పాటు, డిక్షనరీలు, నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. హెచ్ఎం రాములు, పోచయ్య, సంతోష్‌కుమార్, కనకరాజు, పరశురాములు, కనకరాజు, కరుణాకర్, శ్రీకాంత్, సాయి కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

◆ దాతల సహకారం అభినందనీయం

మర్కూక్(గజ్వేల్): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు దాతలు శ్రీకర ఫార్మా ప్రైవేట్ పరిశ్రమ ప్రతినిధులు బ్లాంకెట్లు అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఎంఈఓ వెంకట్‌రాములు అన్నారు. కస్తూర్బాగాంధీ గురుకుల బాలికలకు ఉపాధ్యాయుడు భూపతిరెడ్డి, మర్కూక్ గ్రామస్తుడు మోర్సు సుధాకర్‌రెడ్డి సహకారంతో ఆర్ఎండీ మేనేజర్ శ్యాంరెడ్డి, గౌర వెంకట్ సుమారు రూ.80 వేల విలువైన 220 బ్లాంకెట్లను అందజేశారు. ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

◆ దోమలపై అవగాహన

సిద్దిపేట ఎడ్యుకేషన్: ఎనాఫిలిస్ దోమల ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని డిగ్రీ కళాశాల బయోటెక్నాలజీ విభాగాధిపతి రోహిణి అన్నారు. కళాశాలలో దోమలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దోమలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

గజ్వేల్‌రూరల్: ప్రజ్ఞాపూర్‌లో సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో గురువారం పారిశుద్ధ్య కార్మికుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వేదిక కన్వీనర్ శ్యాంప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరేశ్‌బాబు, రాష్ట్ర కన్వీనర్ ప్రసాద్ మాట్లాడారు. అనంతరం వారిని సత్కరించారు. సాయినాథ్‌రెడ్డి, శివకుమార్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

◆ అంగన్‌వాడీ నిర్మాణానికి భూమిపూజ

దుబ్బాకరూరల్: మండలంలోని చిట్టాపూర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ మాట్లాడారు. నిర్మాణానికి రూ.8లక్షలు మంజూరయ్యాయన్నారు. రాజిరెడ్డి, రెడ్డి బాల్‌నర్సు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
యం. నాగరాజు-9010957373
రమేష్ - 9951952990